దానికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: "నీవు చెప్పిన ఆ మాట, ఒకవేళ సముద్రపు నీటిలో కలిపితే, అది నీటినంతా కలుషితం చేసి వేసేది

ఉమ్ముల్ ముమినీన్ ఆయిషా రదియల్లాహు అన్హా ఉల్లేఖన: నేను ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో ఇలా అన్నాను: "సఫీయ్యా గురించి మీకు తెలుసు కదా, ఆమె ఇలా-ఇలా ఉంది..." (ఉల్లేఖకులలో ఒకరు ఇలా పలికినారు: ఆమె 'పొట్టిగా ఉంది’ అని). దానికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: "నీవు చెప్పిన ఆ మాట, ఒకవేళ సముద్రపు నీటిలో కలిపితే, అది నీటినంతా కలుషితం చేసి వేసేది." అది విని ఆమె ఇలా అన్నది: "నేను మీ వద్ద ఒకరిని వెక్కిరించాను, అనుకరించాను (అంటే, ఎవరో ఒకరి నకిలీగా నటించాను) అని అనగా, దానికి ఆయన 'నాకు ఎంతటి గొప్ప బహుమతి ఇచ్చినా కూడా, నేను ఎవరినైనా వెక్కిరించాలని, అనుకరించాలని అనుకోను.'" అని పలికినారు. [ప్రామాణికమైన హదీథు] [అబూదావూద్, అత్తిర్మిదీ మరియు అహ్మద్ నమోదు చేసినారు:]

విశ్వాసుల మాతృమూర్తి అయిన ఆయిషా (రదియల్లాహు అన్హా), ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో ఇలా అన్నారు: "సఫీయ్యా గురించి మీకు తెలుసు కదా..." (అంటే, ఆమె శరీరంలో ఒక లోపం గురించి అంటే ఆమె పొట్టిగా ఉండడం గురించి ప్రస్తావించారు). దానికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సమాధానము ఇచ్చినారు: "నీవు చెప్పిన ఆ మాట, ఒకవేళ సముద్రపు నీటిలో కలిపితే, అది ఆ నీటిని పూర్తిగా కలుషితం చేసి, దాని స్వభావాన్ని మార్చి, చెడిపోయేలా చేస్తుంది." అపుడు ఆయిషా రదియల్లాహు అన్హా ఇలా అన్నారు: "నేను ఒకరిని వెక్కిరిస్తూ అనుకరించాను." దానికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "ఎంతటి గొప్ప సంపద ఇచ్చినా కూడా, నేను ఎవరి గురించి అయినా తప్పుగా మాట్లాడడాన్ని, లేదా అతడి చర్యలను / మాటలను వెక్కిరిస్తూ, ఆటపట్టిస్తూ అనుకరించడాన్ని నేను ఇష్టపడను."

http://www.sunnah.global/hadeeth/te/show/3705